# జైమిని Jaimini

**Astrological Bi-Lingual monthly e-magazine**

*(Available in 'Telugu' and 'English' languages)*

**July 2017**



# Jaimini



## Astrological Bi-lingual Monthly eMagazine

## Telugu & English

**Founder Editor-** **Sampath kumar Medavarapu**

**Editor-** **Shanmukha Teli**

**Volume-1 ; Issue-1** **7-7-2017** **సంపుటి- 1సంచిక-1**

**श्लॊ॥ दशा प्रबन्धॆन विचिंतयॆत् दृढम्**
**दृढॆतरं चाऽष्टकवर्ग गॊचरैः**
**दृढाऽदृढं यॊगवशॆन चिंतयॆत्**
**इति त्रिधा जातक सूक्ष्म संग्रहः ॥**

Dṛḍha karma can be Known by present Daśā Adṛḍhakarmā by Aṣṭakavarga-Gocāra [Transit ],Dṛḍhādṛḍhakarmā by Yoga.Thus the micro level technique of the predictions.

# Jaimini

## Astrological Bi-lingual

## Magazine

## Telugu & English


Volume-1 ; Issue-1 July 2017



Editors-

Sampath kumar Medavarapu –
Shanmukha Teli

Panel of Scholars

1-Dileep .T

2-Guru Rajesh

3-YVLN Prasad

4-Chandrasekhar Rao

5-Viswnath .N

6-SatyaRao.P

7-kedar.T

8-K.Nirmala Devi

9-Dr. Sunadari Prakhya

10-N.Kamala Devi

11-P.Nanaji Patnaik

12-P.V.Ramana


## CONTENTS


1-సంపాదకీయం – సంపత్ కుమార్.M

2-జైమినీ సూత్రేషు పఞ్చమాధ్యాయ: సవ్యాఖ్య:

3-జైమిని ఆత్మకారకుడు -డా ॥ సుందరీ ప్రఖ్య

4- జైమిని లో పైద్య జాతకం ? సత్యారావు.పి

5-శ్రీమంతుడా ? దరిద్రుడా ? Y.V.L.N.ప్రసాద్

6-జైమిని విధానంలో జాతక విశ్లేషణ {చర దశ}

-Ch-చంద్రశేఖర రావు

7-జైమిని లో ప్రశ్న ఎలా చూడాలి?

– సంపత్ కుమార్.M

8-ఆరూఢ లగ్నం-దనయోగ విశ్లేషణ- P.V.రమణ

9- Raja Yoga and Timing Events – T.Dileep

10-How to predict Darpana dasa-T.Dileep

11-Your technical difficulties solved-


**Next Issue features....................**

**This month on "Jaimini"- 70 Years ago**

**Letters to the Editor**

**Daily Guide for Aug 2017**

**Your Personal Problems Solved.**

**Market Forecasts for Aug 2017.**

**Kindly send your opinion on**

**"The best article"**

**Before 31-07-2017**

# సంపాదకీయం

## జైమిని ఋషయే నమః

మానవుడు ఎల్లప్పుడూ సుఖమునే కోరుతాడు.వర్తమానం –భవిష్యత్...రెండూ సుఖంగా గడవాలని ఆశిస్తాడు.కానీ పూర్వకర్మలననుసరించి ఆ యా సుఖ దుఃఖ ఫలితములు పొందుతాడు.జరుగబోయే మంచీ-చెడూ తెలుసుకోవాలంటే ఒక్క జ్యోతిషశాస్త్రమే ఆధారం. ఇందులోకూడా అనేకవిధానాలున్నాయి.కానీ జైమిని విధానం అతి సులభమైనది , నూటికి 97 % శాతం ఖచ్చితమైన ఫలితాలివ్వగలదు.

జైమిని వాట్సాప్ గ్రూప్ ద్వారా 90 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ జైమిని విధానం మరింత బాగావ్యాప్తి చేయాలనే సదుద్దేశ్యం తో ఈ మాస పత్రిక [ఇ] రెండు భాషలలో [ తెలుగు-ఇంగ్లీషు]ప్రారంభించడం జరిగింది.ప్రతీనెలా 7వ తేదీ ఇది విడుదలఔతుంది.

పేజీలసంఖ్య కంటే విషయానికే అధిక ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. పత్రిక నమూనా శ్రీ బి.వి. రామన్ గారి పత్రికను అనుకరించి కేవలం జైమిని శాస్త్ర విషయాలకు మాత్రమే పరిమితమై, రెండు భాషలలో వెలువరించడం జరుగుతున్నది. జైమిని వాట్సాప్ గ్రూప్లో శిక్షణ పొందిన ప్రతీ వారూ ఏదో ఒక విషయం పై తప్పక ఒక వ్యాసం వ్రాసి పంపించాలి. కనీసం రెండు పేజీలుండాలి. అదికం గా 7 పేజీలు దాట రాదు.విషయ సూచికలో- జైమిని ఉపదేశ సూత్ర గ్రంథము యొక్క అముద్రిత –అప్రకాశిత- **5 వ అధ్యాయం** సీరియల్ గా ఇవ్వబడుతుంది.**70 సంవత్సరాలక్రితం** బి.వి.రామన్ గారి పత్రికలో వచ్చిన జైమిని శాస్త్ర సంబంధిత విషయాలు, ముఖ్యమైన సందేహములూ-సమాధానాలూ, పరిశోధనాత్మక వ్యాసాలూ ఇవ్వడం జరుగుతుంది.

పాఠకుల ప్రశ్నలకు, సందేహాలకూ సమాధానం ఇవ్వబడుతుంది.90 మంది సభ్యులలో 12 మంది Board of Scholars గా ఉంటారు.ఆ తరువాత జైమిని శాస్త్రం పై వ్రాసిన వ్యాసాల ఆధారంగా Scholars సంఖ్య పెంచడం జరుగుతుంది. ఈ పత్రికను ఇతర గ్రూప్లలో కూడా పోస్ట్ చేయవచ్చు.జైమిని విధానం తెలిసిన వారిని కూడా గ్రూప్ లో చేర్చవచ్చు.అందుకు ఫీజు ఏమీ చెల్లించనవసరం లేదు.సద్విమర్శకూ మంచి మంచి సలహాలకూ సర్వాదా ఆహ్వానం పలుకుతున్నాం.

వివరణాత్మక-పరిశోధనాత్మక వ్యాస రచయితలకు జూలై 2018 లో నగదు బహుమానం లేదా జ్యోతిష పుస్తకములు [ From Sampath kumar Library] బహుమతిగా ఇవ్వబడతాయి-

**SK.**

స్వస్తి

**Un-published** ***5th Chapter*** **of "Upadesa Sutras"**

**ఈ అముద్రిత జైమిని ఉపదేశ సూత్ర పఞ్చమాధ్యాయము శ్రీ శ్రీపాద వేంకటరమణ దైవజ్ఞుల నుండి శ్రీ మథుర కృష్ణమూర్తి శాస్త్రి గారి ద్వారా శ్రీ రవీంద్ర భగవత్ గారికి చేరినది. వీరి ద్వారా సంపత్ కుమార్ వద్దకు చేరినది. దీనిని సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానముతో ప్రప్రథమముగా ఈ ఇ-మాగజైన్ లో ప్రచురించుచున్నాము.**

**సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- మేడవరపు సంపత్ కుమార్ -కాకినాడ**

## జైమినీ సూత్రేషు పఞ్చమాధ్యాయ: సవ్యాఖ్య:

## పఞ్చమాధ్యాయ:- ప్రథమపాద: { 58 సూత్రాణి }

## అథ పఞ్చమాధ్యాయే ప్రథమ: పాద:

**అథాఽతో భావయోగానాం ఫలాదేశ: 5-1-1**

సంస్కృత వ్యాఖ్య:- అథానంతరం భావయోగానాం ఫలాదేశం ప్రదర్శయతి ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- అథ = అనగా ,నాలుగు అధ్యాయములలో రాశులపై ఫలితములను వివరించిన అనంతరం, ఇపుడు భావములపై- భావ యోగములపై ఫలిత విచారణ చేయబడుతున్నది. ఫలాదేశ: అనునది , తరువాత సూత్రములలో అవసరమైన చోట "**అనువృత్తి**"గా వచ్చును.

**సామాన్యమవిభాగేన 5-1-2**

సంస్కృత వ్యాఖ్య:- సామాన్యత: అవిభాగేనవిభాగరహితేన ఫలప్రదర్శనం దర్శయతి ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- ఈ ఫలితములు విభజనలేకుండా , అనగా బాలారిష్ట-ఆయుర్దాయ-స్త్రీ-మొదలగు విభజన చేయకుండా సామాన్యముగా వివరించబడుతున్నది.

**ఆత్మప్రకృతి గుణకర్మ క్రియాసు 5-1-3**

సంస్కృత వ్యాఖ్య:- ఆత్మ ప్రకృతి కారకాది గ్రహాణాం ప్రకృతిగుణధర్మ క్రియాలక్షణే కల్పయిత్వా ఫలాని ప్రదర్శనీయానీతిభావ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- ఫలాదేశ: అనుపదము ఒకటవ సూత్రమునుండి అనువృత్తిగా ఈ సూత్రము వద్దకు వచ్చును. ఆత్మకారకాది గ్రహములకూ, సహజ కారక గ్రహములకూ,స్వభావము-గుణములూ- క్రియలూ కల్పించి జాతకఫలితములు చెప్పవలయును. అనగా ఆత్మకారకుడు గురుడైనచో అట్టి గురునకు స్వభావమును { జాతి-గుణ-క్రియలు } ఏర్పరచాలి-అనగా బ్రహ్మణత్వము- భక్తి, సంప్రదాయ విద్యలయందు ఆసక్తి-ఆచారమూ-సత్యనిష్ట-తపస్సు-ఉపాసన- ధనము-కుటుంబ వృద్ధి-కీర్తిప్రతిష్టలు-విద్యాబోధన చాతుర్యమూ-శిష్యులను కలిగి ఉండుట-ఊబ శరీరమూ-దేవాలయ,

పాఠశాల,ధార్మిక సంస్థలఏర్పాటు-ప్రముఖ సంస్థలలో సభ్యత్వమూ-శాస్త్రపాండిత్యమూ-జ్యోతిషాది విద్యలయందు ప్రవీణత-వేదాంత విచారణ మొదలగు ఫలితములు చెప్పవలయును.........

## పరాభిధానం త్రికం సమగురుక్రమేషు 5-1-4

సంస్కృత వ్యాఖ్య:- పరతోఽబిధాన త్రయే కేంద్ర-త్రికోణ ఉపచయేషు చ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- ఫలాదేశ: అనుపదము ఒకటవ సూత్రమునుండి అనువృత్తిగా ఈ అధ్యాయంలో వచ్చును. అభిధానం= చెప్పబడిన ,త్రికం = మూడునూ, అనగా కేంద్ర-త్రికోణ- ఉపచయ స్థానములు పరత:= ఇతర యోగ సహకారములతో పరిశీలించి ఫలాదేశమును వివరించవలయును.

కేంద్ర-త్రికోణ- ఉపచయ స్థానములకు, జాతకుని భవిష్యత్ సూచించుటలో ప్రధానపాత్ర కలదు. అభిధానత్రయమనగా మరొక అర్ధము కలదు.భూత-భవిష్యత్-వర్తమానములు ,ఇవి

సమ= 9 [ కోణములు }; గురు = 11 { ఉపచయములు } ; క్రమ =4 కేంద్రములు-కటపయ రీత్యా వివరించబడినవి.ఇచట గురు అను పదమునకు కటపయ కట్టవచ్చునా? అను సందేహము అవసరం లేదు. ఎందుచేతననగా " న గ్రహాణాం" అని చెప్పబడినది కదా? అని ప్రశ్న, కానీ ఆ సూత్రము గ్రహములు కటపయ రీత్యా సాధించకూడదు అని మాత్రమే తెలియ జేయుచున్నది.లేనిచో కేంద్ర-త్రికోణ- ఉపచయ స్థానములు అను అర్ధము ఈ సూత్రము ద్వారా వివరించలేము.

మరొక అంతరార్ధమేమనగా- "**యథాసంఖ్యమనుదేశ: సమానాం**" అను న్యాయము రీత్యా, కేంద్ర-త్రికోణ-ఉపచయములు ,క్రమముగా భూత-భవిష్యత్-వర్తమానములను తెలియజేయును. [ ఈ విషయములో పరిశీలించవలసినది చాలాఉన్నది.]

## సంధ్యాఽశేష శేముషీ సహకారీ 5-1-5

సంస్కృత వ్యాఖ్య:- గ్రహాణాం త్రికోణ రాశిఫలస్య వృద్ధి: , ప్రదర్శనధర్మస్య సహకారీభవతీత్యర్థ:।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం-సంధ్యా= 5 అనగా అయిదవస్థానము , ఫలితములు చెప్పటలో విశేషముగా సహకరించును. త్రికోణ రాశుల బలము బాగున్నచో శేమూషీ= బుద్ధిబలము తోడై భవిష్య ఫలితములు చక్కగా వివరించవచ్చును.

## న వికారో ప్రాయశోరూపే 5-1-6

సంస్కృత వ్యాఖ్య:-ప్రాయశ:=బహుశ:, గ్రహాణాం వికారం వినా రూపే ఉచ్చాది బలేన కల్పనీయమితి భావ:।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- ప్రాయశ:=సామాన్యముగా, గ్రహాణాం వికార: = గ్రహముల స్వక్షేత్ర-ఉచ్చాది బలములు పరిశించనవసరం లేదు. ఎందుచేతననగా ..తరువాత సూత్రములో వివరించుచున్నాడు.

ప్రాయశ: అని చెప్పుట వలన గ్రహములకు బల పరీక్ష పూర్తిగా అవసరము లేదు –అనునది సరికాదని భావించవలయును.

**సమర్థేఽప్యసమర్థస్సర్వత్ర 5-1-7**

సంస్కృత వ్యాఖ్య:- సమర్థే= బలిష్టే అసమర్థే =బలరహితేఽపి తద్బలాబల ఫలాని సర్వత్ర యోజనీయమితి భావ:।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- సమర్థత గలిగిన గ్రహము కూడా ఒక్కొక్కసారి ఫలితమిచ్చుటలో అసమర్థమగును. అది ఏ విధముగా సంభవించునో ముందు తెలియచేయబడును. మరొక అంతరార్థమేమనగా- గ్రహము ఫలితమివ్వగల సమర్థత కలిగిననూ, సమర్థత లేకపోయిననూ, వాటి వాటి ఫలితములు తప్పక ఇచ్చును. అసమర్థ గ్రహములు కూడా ఫలితములను తప్పక ఇచ్చునని భావము........................................................................................................ **సశేషమ్ 5-6-2017**

## Book Reviews

**Authors are requested to send their books in 2copies for review .**
**Readers are also can submit the epitome of the astrological books either in Telugu or English.**

ఈనాడు మనం ఉపయోగించే లహరి అయనాంశ సృష్టికర్త, మహాగణిత శాస్త్రజ్ఞుడు – పఞ్చాంగ రచనలకు మూలమైన "ఎఫిమెరిస్" రచయిత అయిన **N.C.Lahari [ శ్రీ నిర్మల్ చంద్ లాహిరి ]** గారి ఛాయాచిత్రం ఎక్కడ లభించడం లేదు. కానీ 1942 సం లో వీరు Astrological Magazine లో ఒక వ్యాసం వ్రాసిన సందర్భంగా వీరి ఛాయాచిత్రం ప్రచురించడం జరిగింది, వారు చేసిన జ్యోతిష శాస్త్ర కృషికి కృతజ్ఞతగా వారి ఛాయాచిత్రాన్ని జ్యోతిషమిత్రులకు అందిస్తున్నాం.



Nirmal Chandra Lahari, M.A.,

# జైమిని పద్ధతిలో ఆత్మ కారక గ్రహ ఫలితములు



-డా. సుందరీ ప్రఖ్యా

జైమిని విధానం లో, జైమిని మహర్షి ఫలితాలు చెప్పే పద్ధతిని మనకు సూత్రం రూపంలో వివరించటం జరిగింది. దీనిలో రాశి దశలు, రాశి దృష్టులు, ఆరూఢ చక్రం, ఆత్మ కారకాంశ మొదలైన అంశాల ఆధారంగా ఫలితాలను వివరిస్తారు. జైమిని పద్ధతిలో ఆత్మ కారక గ్రహమును బట్టి ఫలితాలను ఎలా నిర్ణయించ వచ్చు? రాశి చక్రములో నున్న గ్రహములు అన్నింటిలోను ఏ గ్రహము ఎక్కువ భాగమునాక్రమించి ఉండునో ఆ గ్రహము ఆత్మ కారకుడు అగును. ఈ ఆత్మ కారకుడు సర్వ శుభాశుభములను కలిగించుటలో ముఖ్య పాత్ర వహించును. దీనికి ప్రామాణికంగా చెప్పబడిన సూత్రం -

**“ ఆత్మాదిక: కలాదిభిర్నభోగ స్సప్తానా మష్టానాంవా “**

జైమిని మహర్షి “ **సఈష్టే బంధ మోక్షయో:**’” అను సూత్రము ద్వారా జాతక చక్రములో ఆత్మ కారకుని యొక్క ఆధిక్యతను తెలిపెను. రాశి చక్రములో ఆత్మ కారకుడున్న రాశియే కారక లగ్న మవును. ఆత్మ కారక గ్రహము అంశ చక్రములో ఏ లగ్న మందుండునో ఆ లగ్నము కారకాంశ లగ్న మగును. ఒకవేళ రాశి చక్రంలో రెండు, మూడు గ్రహములు సమానంగా వున్నా, బలము గల గ్రహమును ఆత్మ కారకునిగా తీసుకొన వలెను. అనగా శని, కుజుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, చంద్రుడు, రవి ఈ ఏడు గ్రహములు, శని మొదలు రవి వరకు ఒకరి కంటే ఒకరు బలవంతులు. పరాశర విధానములో ఆయుష్కారకుడు శని అయితే- జైమిని విధానములో ఆయుష్కారకుడు రవి.

ఆత్మ కారకుడు ఉచ్ఛ, మిత్ర, స్వక్షేత్ర స్థితి వల్లను, మిత్ర గ్రహ, శుభ గ్రహ సంబంధాల వల్లను బంధనాది కష్టములు తొలగించును. ఆత్మ కారకునికి నీచ, శత్రు క్షేత్రముల స్థితి వలన, పాప గ్రహ సంబంధం వలన తన దశ, అంతర్దశా కాలములలో బంధనాది కష్టములు కలిగించును. ఆత్మ కారకునికి పాప గ్రహ సంబంధము వలన ప్రతికూలుడై దుష్కర్మలను కలుగ చేసి సంసార రూపమగు బంధములను కలిగించును. శుభ గ్రహ సంబంధం వలన జ్ఞానము, పుణ్య క్షేత్రము లందు నివసింప చేయుట, మొదలైన సత్కర్మలచే సంసార విముక్తినిచ్చును.

*******

ఆత్మ కారకునికి అధిక గ్రహమని కూడ చెప్పబడినది. ఆత్మ కారకునితో కూడుకున్న రవి లగ్నమందున్ననూ-కారకాంశయందున్ననూ సమస్త కార్యములు నెరవేరును, పూర్ణ చంద్ర శుక్రులున్న గొప్ప ధన వంతుడు, పండితుడు-త్త-భోగి, కుజునితో యున్న సేనాధిపతి- పోలీస్ శాఖ- శస్త్ర వైద్యుడు, బుధునితో నున్న, కంప్యూటర్ రంగం- శిల్పకళ-జ్యోతిషం -చిత్ర పట నిర్మాణములు, వస్తు, పాత్ర సామానుల వ్యాపార మందును, వాణిజ్యం వృత్తిగా గల అగు వాడును, గురువుతో వున్నపుడు వైదిక కర్మలు-ఉపాధ్యాయ వృత్తి- ఆర్ధిక రంగం-తపస్సు-ఉపాసకుడు- గ్రంథరచన చేయువాడు అగును, శుక్రునితో వుండిన దీర్ఘాయుష్మంతుడు-లలిత కళలు- చినిమారంగం- సంగీతం-నాట్యం-రాజకీయములు, స్త్రీల యందు ఆసక్తి కలవాడుగను, శనితో కూడినపుడు సేవకావృత్తి-కష్టజీవి- ప్రఖ్యాతుడు-కులముఖ్యుడు- సమస్త విషయములందు వ్యాపకము కలవాడుగానూ- నీచ సేవ చేయువాడు అగును., కేతువుతో వున్నపుడు-ఇంజనీరింగ్- మతసంబంధ కార్యములు- వేదాంతము- విష వైద్యమందు, లోహాది కార్యము లందు సమర్ధుడగును.

ఆత్మ కారక గ్రహము నవాంశలో ఏ అంశ యందు ఉండునో ఆ లగ్నమును కారకాంశ లగ్న మందురు. ఈ కారకాంశమును బట్టి కూడా ఫలితములు చెప్పబడును. దీనికి ప్రమాణ సూత్రం:

**"అధ స్వాంశో గ్రహాణామ్ "**

**(1)** మేషం కారకాంశ అయిన మూషిక మార్జాలాదుల వలన దు:ఖము కలుగును. స్వార్ధ పరుడు, పోలీస్ విభాగాలలో కాని, రక్షణ శాఖలో కాని, స్వార్ధపరుడు- అపహరణబుద్ధి- కుజ కారకత్వ సంబంధిత వృత్తి కాని వుంటుంది. **సూత్రము: "పంచ మూషిక మార్జారా:।"**

**(2)** వృషభం కారకాంశ అయిన సుఖ కరము, శుచి శుభ్రత గల వారగును. & logistics సంబందిత వృత్తి ఉండును . **దీనికి ప్రామాణిక సూత్రం : ' తత్ర చతుష్పాద :**

**(3)** మిధునము కారకాంశ అయిన చర్మవ్యాధి- స్థూలశరీరం-కొలస్ట్రాల్-మొ ॥ కలుగును..వ్యాపారం , ఆలోచనాపరుడు , జర్నలిజం సంబందిత వృత్తి లో ఉండును .దీనికి **సూత్రం : మృత్యౌ కండూ స్థౌల్యం చ**

**(4)** కారకాంశ కర్కాటకం అయిన జల భయం , కుష్టు రోగములు , ఆస్మా వ్యాధులు కలుగును . దీనికి **సూత్రం :దూరే జల కుష్టాది**

**(5)** సింహం కారకాంశ అయిన జంతువుల వలన దు:ఖము, వాహనముల వలన ప్రమాదములు కలుగును . డాంబికుడు- విశ్వాస పాత్రుడు గా ఉండును . దీనికి **ప్రామాణికసూత్రం : శేషా :శ్వాపదాని.**

**(6)** కన్య కారకాంశ అయిన మిధునము వలె ఫలితములు మరియు అగ్ని...ఆయుధములు మొదలగు వాటిచే దు:ఖము కలుగును . దీనికి **సూత్రం ; మృత్యువజ్ఞయాగ్ని కణశ్చ**

**( 7 )** తుల కారకాంశ అయిన వర్తక వ్యాపారములు చేయువాడు , లౌక్యుడు , స్థిత ప్రజ్ఞత కలవాడు అగును . దీనికి **సూత్రం : లాభే వాణిజ్యమ్**

**(8)** వృశ్చికం కారకాంశ అయిన జల సర్పములవలన , జలము లో ఉన్న జీవులవలన దు:ఖము కలుగును . చిన్న వయస్సు లో తల్లి పాలు త్రాగకుండుట జరుగును . పరుష వాక్కు , స్వార్ధ పరుడుగాను , ముక్తసరిగా ఉండుట ,పరిశోధనలు చేయువాడు అగును . దీనికి **సూత్రం : అత్ర జల సరీసృపా :స్తన్య హానిశ్చ** .

( **9** ) కారకాంశ ధనుస్సు అయిన వాహనముల నుండి కానీ ఎత్తైన ప్రదేశముల నుండి గాని నెమ్మది నెమ్మదిగా క్రిందకు జారిపడును .కర్మ భ్రష్టుడగును. దీనికి **సూత్రం : సమేవాహనాదుచ్చాచక్రమాత్ పతనం**

**(10)** కారకాంశ మకర రాశి అయిన చేపలు , పక్షులు ,గ్రహముల వలన భాధలు మరియు శరీర మందు దురదలు-ఫైలేరియా- కంతులు వలన భాధలు , పట్టుదల ,సమయస్పూర్తి కలిగి ఉండుట మరియు ఇంటికి దూరంగా ఉండుట జరుగును . దీనికి **ప్రామాణికం : జల చర-ఖేచర- ఖేట-కండూ-దుష్టగ్రంధ యశ్చ్చరి:ఫే.**

**(11 )** కుంభం కారకాంశ అయిన యెడల చెఱువులు , తటాకములు , బావులు మొదలగు వానిని తవ్వించు పుణ్యకర్మలు చేయును . ధర్మ బుద్ధి, ఆధ్యాత్మిక కర్మలందు ఆసక్తి ఉండును .దీనికి ప్రామాణిక సూత్రం : **తటాకాదయోధర్మే.**

( **12** )- మీనం కారకాంశ అయిన యెడల నిత్యము ధర్మమందు ఆసక్తి మరియు సదాచార ప్రవర్తన-ధర్మనిష్ఠ గలుగును .మితభాషి , యోగసాదన, వేదాంత దృష్టి , కర్తవ్య పాలకుడు అగును . దీనికి **ప్రామాణిక సూత్రం : ఉచ్చేధర్మ నిత్యతా కైవల్యంచ** .

అంతేకాక శుభ రాశి యందు గాని , శుభాంశ యందు గాని కారకాంశ వున్నప్పుడు ధనవంతుడగును. కారకుని అంశ యగు రాశికి అనగా కారాకాంశ చక్రమందు కేంద్రములందు శుభులున్నప్పుడు ఉన్నతస్థితి కలుగును . కారకునికి శుభ సంబంధం గలిగి , లగ్న మందు శుభ గ్రహముండి, అంత్య గ్రహం శుభ గ్రహమై ఉచ్చ లేదా స్వక్షేత్రమై పాప గ్రహ దృష్టి లేనప్పుడు శుభ ఫలితములు జరుగును.కారకాంశ లగ్నమునకు లేదా ఆత్మాకారకునకు లేదా నవాంశ లగ్నమునకు వ్యయమందు [12 వ స్థానం] కేతువు ఉన్నచో జాతకునికి కైవల్యము కలుగును .అట్టి జాతకుడు పునర్జన్మ పొందడు.

కేతువుతో కలసి పాపగ్రహము లేదా నీచ గ్రహము కూడా ఉన్నచో . శుభ గ్రహ సంబంధమున్నచో స్వర్గ లోక ప్రాప్తి, పాపగ్రహ సంబంధ మైన నరక లోక ప్రాప్తి గలుగును .

కారాకాంశమందున్న గ్రహములను బట్టి కూడా ఫలితములు చెప్పవచ్చును . కారకాంశ యందు రవి ఉన్న ప్రభుత్వోద్యోగం చేయును. రాజ కార్య తత్పరుడు , చంద్రుడున్న ఐశ్వర్య వంతుడు & స్వతంత్రముగా విద్యల వలన జీవించువాడు , అంగారకుడున్న వైద్యం- పరిశ్రమలు- శాస్త్ర వేత్త , ఆయుధములు ధరించి యుద్ధము చేయువాడు , అగ్ని వలన లోహములు కరిగించి వస్తువులు తయారుచేసి జీవించువాడు , బుధుడున్న వర్తక వ్యాపారములు చేయువాడు , గురుడున్న వైదిక కర్మ యందు నిష్ణాతుడు & వేద శాస్త్రములు తెలిసిన వాడు , శుక్రుడున్న రాజకీయములు-మందులు-వస్త్రములు-ఆభరణములు -అలంకరణ- యందు ఆసక్తి గలవాడు , దీర్ఘాయుష్షు గల వాడు , శని ఉన్నయెడల ప్రసిద్ధ కర్మలచే జీవించువాడు , రాహు ఉన్నయెడల లౌక్యం చే జీవించువాడు- మధ్యవర్తి- పంపిణీ సంస్థ- కంప్యూటర్ రంగము వైద్యం చేయువాడు మొ॥, కేతువున్న సర్కస్- మెజీషియన్-మంత్ర తంత్రములు- భూత వైద్య వృత్తి- ఇంజనీరింగ్- పశువుల పెంపకం- చిట్ ఫండ్- దొంగతనము - చేయువాడగును.

ఇదేవిధంగా కారకాంశ లగ్నం నుండి ఉన్న భావాలలో ఉన్న గ్రహములను అనుసరించి ఫలితములు చెప్పవచ్చును . కారాకాంశ లగ్నము పై ఉన్న గ్రహ దృష్టులను బట్టి కూడా ఫలితములు చెప్పవచ్చును .

ఈ విధముగా జైమిని పద్ధతి లో ఆత్మ కారకుని బట్టి అనేక ఫలితములు చెప్పవచ్చును . అందుకే ఆత్మకారకునికి జైమిని పద్ధతి లో అత్యంత ప్రాముఖ్యత కలదని తెలియుచున్నది .

********

**గ్రహముల షడ్ బల వివరణ**

## శ్లో ॥ స్థాన-దృక్-కాల- నైసర్గ-దృష్టి-చేష్టాశ్చ షడ్ బలాః

## షడ్ బలము వేరు, షడ్ వర్గ బలము వేరు

# జైమిని విధానం లో వైద్య విద్య



-సత్యారావు .P

జైమిని శాస్త్ర ప్రకారము తెలుసుకొను విదానము జైమిని విధానములో వైద్య విద్యకు సులభ సూత్రములు రెండు కలవు. మొదటిది: **బుధ దృష్టే భిషక్** – రెండవది: **శుక్రేందూ శుక్ర దృష్టే రసవాదీ**. మొదటి సూత్ర ప్రకారము: కారకాంశ యందు బుధుదు ఉన్న, కారకాంశను బుధుడు చూసిన వైద్యుడగును. రెండవ సూత్ర ప్రకారము: కారకాంశ యందు శుక్ర-చంద్రులున్న, కారకాంశను శుక్రుదు చూచినా జాతకుడు ఫార్మసీ లేదా రసాయనములు, పాలు, మద్యము మొదలగు వ్యాపారములు గాని వాటికి సంబంధించిన ఉద్యోగములు గాని పొందును. వీటికి కొన్ని ఈ దిగువనున్న ఉదాహరణలు గమనించ గలరు ఉదా : 1 - 12 Feb 1959 16:00 Paruchuru

| | | | |
|---|---|---|---|
| కే చం | | కు | |
| శు | రాశి | | ల |
| బు ర | | | |
| శ | గు | | రా |

| | | | |
|---|---|---|---|
| కు | శు | | |
| | నవాంశ | | శ ల రా |
| కే చం | | | |
| | | | బు ర గు |

ఆత్మ కారకుడు : రవి;కారకాంశ : కన్య; కారకాంశలో బుధుని గమనించగలరు.

**ఉదాహరణ-2- 27 Aug 1959 03:15 Visakhapatnam**

| | | | |
|---|---|---|---|
| కే | | చం | |
| | రాశి | | బు ల |
| | | | (శు) ర |
| (శ) | గు | | రా కు |

| | | | |
|---|---|---|---|
| | రా | చం | (శ) ర |
| | నవాంశ | | గు |
| బు కు | | | ల |
| | | కే | (శు) |

ఆత్మ కారకుడు : బుధుడు;కారకాంశ : మకరము ; కారకాంశలో బుధుని గమనించగలరు

ఉదా : 3 07 Sep 1960 02- 20 Amalapuram

| | | | |
|---|---|---|---|
| చం | | కు | |
| కే | | | ల |
| | రాశి | | బు ర రా |
| (శ) గు | | | శు |

| | | | |
|---|---|---|---|
| | శు గు కే | | |
| | నవాంశ | | ల |
| | | | |
| బు | | రా ర | కు చం (శ) |

ఆత్మ కారకుడు : కుజుడు; కారకాంశ : కన్య;కారకాంశపై బుధుని దృష్టి గమనించగలరు

ఉదా : 4 - 04 Sep 1963 23:11 Eluru

| | | | |
|---|---|---|---|
| (గు) చం | | ల | రా |
| | | | |
| (శ) | రాశి | | శు ర |
| కే | | కు | బు |

| | | | |
|---|---|---|---|
| | బు | రా ల | |
| (గు) | నవాంశ | | చం |
| | | | (శ) |
| | కే | కు | శు ర |

ఆత్మ కారకుడు : గురుడు;కారకాంశ : కుంభము;కారకాంశపై బుధుని దృష్టి గమనించగలరు

ఉదా : 5 - 02 Jun 1964 09:54 Visakhapatnam

| | | | |
|---|---|---|---|
| | బు కు గు | ర | రా (శు) |
| శ చం | | | ల |
| | రాశి | | |
| కే | | | |

| | | | |
|---|---|---|---|
| | | | కే ర |
| | నవాంశ | | |
| శ (శు) | | | |
| రా ల | బు కు | చం | గు |

ఆత్మ కారకుడు : కుజుడు; కారకాంశ : వృశ్చికము ; కారకాంశలో బుధుని గమనించగలరు

ఉదా : 6 - 09 Nov 1964 18:35 Kaikalur

| | | | |
|---|---|---|---|
| | (గు) | ల | రా |
| శ | రాశి | | |
| | | | కు |
| కే చం | బు | ర | శు |

| | | | |
|---|---|---|---|
| | కే ల | ర | శు కు |
| | నవాంశ | | |
| | | | |
| (గు) | శ | రా చం | బు |

ఆత్మ కారకుడు : గురుడు;కారకాంశ : ధనుస్సు ;కారకాంశపై బుధుని ద్రుష్టి గమనించగలరు

ఉదా : 7 - 31 Jul 1989 16:20 Visakhapatnam

| | | | |
|---|---|---|---|
| | | | గు చం |
| రా | రాశి | | బు ర |
| | | | శు కు కే |
| (శ) ల | | | |

| | | | |
|---|---|---|---|
| బు | కే | కు | చం |
| | నవాంశ | | ల |
| | | | (శ) శు |
| | గు ర | రా | |

ఆత్మ కారకుడు : చంద్రుడు;కారకాంశ : మిధునము;కారకాంశపై బుధుని ద్రుష్టి గమనించగలరు

**Note : పైనున్న ఉదాహరణ చక్రములలో జైమిని ద్రుష్టులు గమనించగలరు.**

**పత్రిక లో ప్రచురితమైన 10 వ్యాసాలలో ఉత్తమమైన 3 వ్యాసాల రచయితల పేర్లను**

**తరువాత సంచిక లో ప్రచురించడం జరుగుతుంది.**

**చదువరులు కూడా ఉత్తమ వ్యాసం పేరును సంపాదకునికి తెలియజేయవచ్చు.**

**ఆగస్ట్ 25 లోగా తెలియజేయాలి.**

# శ్రీమంతుడా ? దరిద్రుడా ?



-Y.V.L.N Prasad

కాదేది కవితకు అనర్హం అంటారు శ్రీశ్రీ గారు. అలాగే జ్యోతిష శాస్త్ర పరముగా ఉచ్చ, నీచ గ్రహాలు అడ్డు కావంటారు జైమిని మహర్షి గారు. వివరాలలోకి వెళితే ఒక జైమిని సూత్రమును ఇక్కడ విధిగా గుర్తుకు తెచ్చుకోవాలి. అదే **తస్మిన్ ఉచ్చే నీచే వా శ్రీమంత:**, అంటే జాతక చక్రములో ఉచ్చ గ్రహ స్థితి ఉన్న లేక నీచ గ్రహ స్థితి ఉన్న జాతకుడు శ్రీమంతుడు కావచ్చు అని అర్థం. సహజముగా ఉచ్చ గ్రహ స్థితి ఉన్న జాతకుడి మన: తత్వం సంతృప్తితో ఏంతో ఉన్నతమైన సంతోషాన్ని అనుభవించే స్థితిలో ఉంటుందన్న విషయం అందరికి తెలుసు. అటువంటి జాతకుడు తన ధన సంపాదనతో మరింత సంతోషాన్ని కుటుంబ తృప్తిని పొందగలడు. అలాగే ఇతరులను సంతోష పెట్టగలదు. అదే నీచ గ్రహ స్థితి ఉన్న జాతకుని మన: తత్వం ఒక రకమైన భయముతో అంటే జీవన సెక్యూరిటి లేదు అనే భ్రమలో ధన సంపాదన కొరకు కష్టపడి ఆర్జించి అందు కొరకు ఇతరుల కష్ట నష్టములకు కారకుడుగా మారి అను నిత్యము అనుమానముతో, భయముతో గడిపే జీవన శైలి కలిగి ఉంటాడు. అదే గ్రహ స్థితి జాతక చక్రములో లేనప్పుడు జాతకుడి ధన సంపాదనలో మార్పు ఈ రెండు స్థితుల మధ్య ఉంటుంది అనడంలో ఎటువంటి అనుమానం లేదు. అందుకే జాతక చక్రములో ఉన్న గ్రహ స్థితి ఆధారముగా కూడా జాతకుడి ఆర్థిక స్థోమతను అంచనా వేసి విశ్లేషణలో ముందడుగు వెయ్యడం ఒక పద్ధతి.

### ఉదాహరణ: 1 బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ ---- లగ్నాధిపతి రవి నీచం.

| | | | |
|---|---|---|---|
| | | Ra | (Ju) |
| (Sa) | Birth Details D1 Shah Rukh Khan Nov 2, 1965 Time 2: 30: 0 Time Zone 5.5 Latitude 28: 39: N Longitude 77: 13: E | | |
| Mo | | | Ur Pl ASC |
| Ve | Me Ke Ma | Ne Su | |

| | | | |
|---|---|---|---|
| A6 | A11 | A7 | A9 |
| A3, A4 | Arudha Chakram | | A10 UL |
| A2 | | | |
| AL A5 | | | A8 |

| | | | |
|---|---|---|---|
| (Sa) Ma | Ve Ra | | |
| Su | Navamsa Kundali D9 | | Mo |
| | | | Me |
| (Ju) | | Lg Ke | |

### ఉదాహరణ: 2 క్రికెట్ ఆటగాడు విరాట్ కోహ్లీ ------ రవి, శుక్రుల నీచం ...

| | | | |
|---|---|---|---|
| Ma | | (Ju) | |
| Ra | Birth Details Virat Kohli Nov 5, 1988 Time 10: 28: 0 Time Zone 5.5 Latitude 28: 39: N Longitude 77: 13: E | | |
| | | | Ke |
| Sa Ur ASC Ne | | Me Pl Su | Ve Mo |

| | | | |
|---|---|---|---|
| | | | |
| A5, A7 | Arudha Chart | | A4, UL |
| A6 | | | A11 |
| A9 | A2, A8 A10 | AL A3 | |

| | | | |
|---|---|---|---|
| (Ju), Su Ra | | Sa Ve | Lg |
| | Navamsa Chart | | |
| Mo | | | |
| | Me | | Ke Ma |

*******

श्लो॥ योगेषु केचित् जायन्तो मूढाः काश्मीर गर्दभाः।योगास्तो किं करिष्यन्ति स्वदशानामनागमे॥यस्य योगस्य यः कर्ता बलवान् जितदृग्युतः । अधियोगादियोगेषु स्वदशायां फलप्रदः ॥

శ్లో|| యోగేషు కేచిత్ జాయన్తే మూఢా: కాశ్మీర గర్దభా:| యోగాస్తే కిం కరిష్యన్తి స్వదశానామనాగమే ||

యస్య యోగస్య య: కర్తా బలవాన్ జితదృగ్యుత: | అధియోగాది యోగేషు స్వదశాయాం ఫలప్రద: ||

**Meaninig-** some natives may be born in good Yogas like some donkeys born in Kashmir [ That means- Donkeys are born in great Kashmir, but what is the use ? ] but is not enough, that there is a Yoga, so it will be given good results , but it is necessary, the Yoga giving planets should run their Dasas. Who has born with good Yoga , but does not get the proper Dasas , it will not execute his good results. The Yoga giving planet should be in strong position and joined with benefic planets, then only he bestow the good results in his Dasa.

# జైమిని విధానంలో జాతక విశ్లేషణ { చర దశ }



-CH.Chandrasekhara Rao

జైమిని పద్ధతి జాతక పరిశీలనా పద్ధతులలో చాలా ప్రాముఖ్యమైనది. జైమిని మహర్షి తన మేధస్సును ప్రతిభను , సూత్రాల రూపంలో మనకు అందించారు.ఆ సూత్రాలను ఆధారం చేసుకొని కారకాంశ ఆరూఢం సులభమైన రాశి,గ్రహ,బలాల గణన లగ్నము ప్రాముఖ్యతతో అద్భుతమైన ఫలితాలిస్తున్న రాశి దశల ఆధారంగా " చర దశ " లో ఈ జాతక విశ్లేషణకు పూనుకున్నాను. నాకు ఈ అవకాశం కల్గించిన గురువు గారు బ్రహ్మశ్రీ మేడవరపు సంపత్కుమారు గారి పాదాలకు నమస్కరిస్తున్నాను.

COLOUM, NELLORE, 18:05:1963, 11:40:00PM

**జన్మసమయమునకు గ్రహస్థితి**

| గ్రహములు | | రాశులు | రాశ్యాధిపతి | భాగ | నక్షత్రము | నక్షత్రాధిపతి | కారక | | దిశ | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| AC | లగ్నము | మకరము | శని | 017:38:36 | శ్రావణ-3 | చం | — | సమక్షేత్రము | --- | అశుభ గ్రహముతో |
| ☉ | రవి | వృషభము | శుక్రుడు | 003:44:10 | కృతిక-3 | రవి | అపత్య | శత్రుక్షేత్రము | బుజగతి | శుభ గ్రహముతో |
| ☽ | చంద్ర | మీన | గురు | 002:04:15 | పూర్వాభాద్ర-4 | గురు | దారా | మిత్ర క్షేత్రము | బుజగతి | శుభ గ్రహముతో |
| ♂ | కుజుడు | కర్కాటకము | చంద్ర | 029:15:18 | ఆశ్లేష-4 | బుధుడు | అమాత్య | సమక్షేత్రము | బుజగతి | అశుభ గ్రహముతో |
| ☿ | బుధుడు | వృషభము | శుక్రుడు | 002:46:03 | కృతిక-2 | రవి | జ్ఞాతి | మిత్ర క్షేత్రము | వక్రగతి | జ్వలిత |
| ♃ | గురు | మీన | గురు | 016:37:09 | ఉత్తరాభాద్ర-4 | శని | భాత్రి | స్వక్షేత్రము | బుజగతి | అశుభ గ్రహముతో |
| ♀ | శుక్రుడు | మేషము | కుజుడు | 006:17:46 | అశ్విని-2 | కేతు | మాత్రి | సమక్షేత్రము | బుజగతి | --- |
| ♄ | శని | మకరము | శని | 029:34:27 | ధనిష్ఠ-2 | కుజుడు | ఆత్మ | స్వక్షేత్రము | బుజగతి | అశుభ గ్రహముతో |
| ☊ | రాహు | కర్కాటకము | చంద్ర | 000:02:53 | పునర్వసు-4 | గురు | — | సమక్షేత్రము | వక్రగతి | అశుభ గ్రహముతో |
| ☋ | కేతు | మకరము | శని | 000:02:53 | ఉత్తరాషాఢ-2 | రవి | — | మిత్ర క్షేత్రము | వక్రగతి | అశుభ గ్రహముతో |
| ♅ | ఇంద్రుడు | సింహ | రవి | 007:50:46 | మాఘ-3 | కేతు | — | --- | బుజగతి | --- |
| ♆ | వరుణుడు | తుల | శుక్రుడు | 020:36:07 | విశాఖ-1 | గురు | — | --- | వక్రగతి | --- |
| ♇ | యముడు | సింహ | రవి | 016:11:44 | పూర్వఫల్గుణి-1 | శుక్రుడు | — | --- | వక్రగతి | --- |
| ⚷ | చిరాన్ | కుంభము | శని | 020:45:31 | పూర్వాభాద్ర-1 | గురు | — | --- | బుజగతి | --- |

**లగ్న కుండలి**

| | | | |
|---|---|---|---|
| గు చం | శు | బు రవి | |
| | | | కు రా |
| లగ్న కే శని | | | |
| | | | |

**నవాంశ కుండలి (సాంప్రదాయక)**

| | | | |
|---|---|---|---|
| కు | | శు | లగ్న |
| రవి | | | చం రా |
| బు కే | | | |
| | గు | | శని |

**ఉదాహరణ- స్త్రీ జాతకం- 18/5/1963 Dob 23.40. Nellore .**

| | | | |
|---|---|---|---|
| పంచమారూడం | **లగ్నారూడం** షష్టారూడం → | | తృతీయారూడం |
| అష్టమారూడం | **ఆరూఢ చక్రం** | | |
| నవమారూడం | | | |
| ద్వితీయారూడం | సప్తమారూడం | చతుర్థారూడం | |

ఆరూఢ లగ్నం మేషం - ఆరూఢం నుండి 3, 6 అధిపతి **జ్ఞాతి కారకుడు** అయిన బుధుడు పుత్రకారకుడు అయిన రవి తో కలిసి దార పదాన్ని వీక్షించడం తో తృప్తి కరమైన వివాహ జీవితం మరియు సంతానం లేకుండా చేసాడు.

దారారూఢం వృశ్చికంలో దారారూఢంపై అమాత్యకారకుడైన కుజ-శని మరియు రాహు-కేతు దృష్టి ,ఆరూఢాత్ దారపదం అష్టమంలో వున్నందున వివాహ జీవితం మొత్తం పాడైపోయింది.

ఆరూఢాత్ భాగ్యాధిపతి అయిన గురువు భ్రాత్రుకారకుడై నవాంశలో అష్టమంలో ఆరూఢాత్ వ్యయంలో ఉండి నందున ధనం నిల్వ చేయడం జరుగలేదు.మరియు భ్రాతృ మరణం కూడా సూచించింది.ఆరూఢం నుండి ద్వితీయంలో రవి ఉన్నందున భుక్తికి లోటు లేకుండా జరిగిపోతోంది.

కారకాంశ నుండి పంచమం షష్టాధిపతి అయిన శని కారకాంశ నుండి తృతీయ అష్టమాధిపతి పతి అయిన కుజుడు చదువు, ఉద్యోగం , సంతాన పురోగతి సంపద మీద

ప్రభావం చూపి సంతానం వివాహ జీవితం లేకుండా చేసి తద్వారా నిస్సంతానానికి కారకుడు అయినాడు.

**భర్త మరణం** "*గురు శూలే కళత్రస్య* " అన్న సూత్రం ప్రకారం గురువు ఉన్నరాశికి 1,5,9, శూల రాసులో భర్త మరణం. జైమినీ కర్కాటక చర దశలో 19/5/1990 నుండి 19/5/98 లో 9/1993 లో జరిగింది.

**తండ్రి మరణం-** రవి మరియు శుక్రుడు వీరిలో బలమైన గ్రహం పితృకారకుడుగా గుర్తించాలి

పిత్రుకారకుడు శుక్రుడు 54.17% బలం కలిగి ఉన్నాడు

రవి 29.17% బలం కలిగి ఉన్నాడు (మూల త్రికోణ బలం,అంశబలం, కేంద్రబలం, మొత్తం బల శాతం ). శుక్రుడుకు 1,5,9, రాసులు మేషం,సింహం, ధనుస్సు, నిర్యాణ శూల దశ లో మరణం.ఈ జాతకురాలి మేషరాశి దశ 19/5/1990 నుండి 19/5/1999 వరకు నడిచింది.12/1993 లో మరణం జరిగింది.

" **అన్యతరాంశశ్చ**"అను సూత్రం ప్రకారం కారకులున్న నవాంశను పట్టి చెప్పాలి శుక్రుడున్న నవాంశ స్వక్షేత్రములో వృషభంలోఉన్నాడు వృషభం నుండి శూల రాసులు లో మేషరాశి మకరం అంతర్దశ 19/5/1993 నుండి 16/5/1994వరకూ జరిగింది

**వృత్తి -**ఆత్మ కారకుడు నుండి దశమాధిపతి బుధుడు కారకాంశాత్పంచమంలో గురు జైమిని దృష్టి,కారకాంశ్యాత్ ద్వితీయ భావ కారకుడు అయిన కుజుడు మీనం లో ఉండి వాక్ సంబంధిత వృత్తి దశమం పైవీక్షణ, కుజుడు అమాత్య కారకుడై 2,5,9,10భావాలకు కారకుడై ఉపాధ్యాయ వృత్తిని సూచిస్తున్నాడు.ఈ జాతకురాలు స్కూల్ టీచర్ గా వృత్తి నిర్వహిస్తున్నది. **వివాహం** ఆత్మ కారకుడు నుండి 3వ స్థానం లో చంద్రుడు బాల్యవైధవ్యం. సౌభాగ్యం సప్తమస్థానంనుండి చూడాలి.సప్తమ స్థానంలో కుజ రాహులు దౌర్భాగ్యం,వైథవ్యం 5,9,భావాలను సూచిస్తూ జ్ఞాతికారకుడైన బుధుడు 6,8,12 భావాలను సూచిస్తూ చిన్న వయసులోనే వైధవ్యం ప్రాప్తించింది.

**భాల్యే విధవా భౌమే ధనసంతక్తా దివాకరే అస్తగతే.**

జన్మ లగ్న సప్తమము లో కుజుడున్నచో బాల్యమున విధవలగునని వరాహమిహిరుడివిదానమునకూడా తెలుస్తోంది.కారకాంశాత్ తృతీయ సప్తమాధిపతుల పరివర్తన కుడా వైధవ్యం ప్రాప్తించింది.

**తల్లి మరణం** చంద్ర కుజులలో బలమైన గ్రహదశలో మాతృమరణం.

చంద్రుడు 18.75% బలం, కుజుడు 60.42% బలం కలిగి ఉన్నాడు.కుజుడు నుండి 1,5,9,శూలరాసుల దశలో మారకం. ఈజాతకురాలి చరదశలో కర్కాటకరాశిలో19/5/1963 నుండి 19/5/1975 వరుకు నడిచింది కర్కాటక శూల దశ అయిన మీనం అంతర్దశలో నవంబర్ 1975 లోనిర్యాణ శూల దశలో మాతృమారకం జరిగింది.

**ఉపపదం- [జగదీశ్ రాజరత్రా విధానం]**లగ్నాధిపతి లగ్నం లోనే ఉన్నాడు.అక్కడి నుండి 4 లో పితృలగ్నం మేషం అయింది, మేషం బేసి రాశి, స్త్రీ జాతకం- అగ్రచరం మీనం ,ఆరాశ్యాధిపతి మీనం లో "స్వస్థే దారా: " సూత్రం ప్రకారం మిధునం అయింది. సంప్రదాయ విధానం లోకూడా 12వ స్థానాధిపతి తన స్థానం నుంచి 4 లో ఉన్నాడు అక్కడినుంచి లెక్క పెట్టినా 4 మిథునం అయింది

**ఉపపదం** - మిథునం ,ఉపపదం నుండి ద్వితీయానికి రాహు కుజులు సంబంధం,అష్టమాధిపతి అయిన రవి+ బుధులదృష్టి వలన నరాల వ్యవస్థ లో లోపం సూచిస్తున్నది.ఈజాతకురాలికి నరాల వ్యాధివలన మూర్చ రోగం కలిగింది. ఉపపదం నుండి దారకారకుడైన క్షీణ చంద్రుడుతో రాహు కలయిక కళత్ర నష్టం జరిగి సన్యాసయోగం కలిగింది.ఉపపద ద్వితీయానికి పాపసంబంధం కలిగి నందున వైవాహిక జీవితకాలం చాలా

తక్కువగా ఉంది. ద్వితీయంలో ఉప పదాత్ ద్వితీయాధిపతికి ప్రబల శత్రువు అయిన రాహువుతో కలయిక కుడా వైవాహిక జీవితకాలం తగ్గించబడింది.

**భ్రాతృ మరణం**- లగ్నం నుంచి 11 వరాశి వృశ్చికం , సప్తమం నుంచి 11 వ రాశి వృషభం

వృషభం 35.48% బలం వృశ్చికం 12.90% బలం,వృషభం బలమైనది.

